'పంచామృతం' పుస్తకావిష్కరణ

పంచామృతం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తుంగతుర్తి, నవంబర్ 5 : తుంగతుర్తికి చెందిన డాక్టర్ హరికిషన్ ఎర్ర రచించిన పంచామృతం పుస్తకాన్ని శ్రీశైలం క్షేత్రంలో మహదేవర లింగస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు, ఆస్తాన సిద్ధాంతి ఆదివారం ఆవిష్కరించారు. స్వయంభూ మహదేవర లింగస్వామి, తూర్పువాడ తుంగతుర్తి దేవాలయ చరిత్ర, స్వామి వారి మహిమలు, భక్తుల అనుభవాలను తెలిపే శివ భక్తుల నిత్య పారాయణ గ్రంథంగా హరికిషన్ ఎర్ర పంచామృతాన్ని తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జ సురేశ్‌కుమార్, మాజీ చైర్మన్ కటకం కిష్టయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జెరిపోతుల సోమన్న, ఉప్పుల మధుసూదన్, నాగరగాని వెంకన్న, వీరబోయిన శ్రీశైలం, బొంకూరి నాగయ్య, తడకమళ్ల సతీశ్, కటకం వెంకటేశ్వర్లు, నారాయణదాసు నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వీరస్వామి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి, నవంబర్ 5 : మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మర్రి వీరస్వామి ఇటీవల మృతిచెందారు. ఆదివారం రామన్నగూడెం సేవా సంఘం ఆధ్వర్యంలో వీరస్వామి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మేడిపల్లి వేణు, తన్నీరు అశోక్‌కుమార్, బంటు నరేశ్, సురేశ్, జూలూరి నరేశ్, లింగరాజు, సురేశ్, అశోక్, జనార్దన్ పాల్గొన్నారు.

నేడు నాగారానికి ఎమ్మెల్యే కిశోర్ రాక

నాగారం, నవంబర్ 5 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం నాగారం మండల పర్యటనకు వస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పసునూరు, పస్తాల, లక్ష్మాపురం, శాంతినగర్, నాగారం, నాగారం బంగ్లా, ఈటూరు, మాచిరెడ్డిపల్లి, వర్ధమానుకోట గ్రామాల్లో ఎమ్మెలయే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతి నిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అరాచకాన్ని ఆహ్వానించినట్లే

- అభివృద్ధిని చూసి ఓటేయండి
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- అర్వపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం

కొత్తగూడెంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, నవంబర్ 5 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అరాచకాన్ని ఆహ్వానించినట్లేనని బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గ అభివృద్ధి చూసి, సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరారు. మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి, సీతారాంపురం, కొత్తగూడెం, రామన్నగూడెం, వేల్పుచర్ల, అడివెంల, ఉయ్యాలవాడ, కుంచమర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కు ముందు నియోజక వర్గంలో ఏ పండుగ చేయాలన్నా ప్రజలు భయపడే వారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కాళేశ్వరం జలాలతో నియోజక వర్గం సస్యశ్యామలంగా మారి భూములన్నీ సిరుల మాగానిగా మారినట్లు తెలిపారు. అర్వపల్లి మండల కేంద్ర నుంచి రెండు జాతీయ రహదారులు వెళ్లడంతో ఒకప్పుడు ఎకరం రూ.5 లక్షలు ఉన్న భూముల ధరలు ఇప్పుడు రూ.50 లక్షలు పలుకుతున్నాయన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పింఛన్లు దశల వారీగా పెంచుతూ రూ.5,016 ఇవ్వడంతో పాటు తెల్ల రేషన్ కార్డులకు కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి, బీసీ బంధు దశల వారీగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే నియోజక వర్గంలోని 15 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథతో మంచి నీళ్ల గోస తీరిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. పర్సాయపల్లి, కొత్తగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఉయ్యాలవాడ గ్రామ సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జీడి భిక్షం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీరవోలు సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, నరేశ్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొల్లంపల్లిలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఎమ్మెల్యే కిశోర్ గెలుపు బాధ్యత అందరిది

- డీసీసీబీ డైరెక్టర్ నర్సయ్య

తుంగతుర్తి, నవంబర్ 5 : తుంగతుర్తి నియోజక వర్గంలో రూ.3 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌దేనని కావునా ముచ్చటగా మూడోసారి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు వెలుగుపల్లి, గొట్టిపర్తి, రావులపల్లి, వెంపటి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గుండగాని రాములుగౌడ్, మట్టిపల్లి కవితాపరమేశ్, మాదాల వెంకన్న, మల్లెపాక రాములు, గోపగాని రమేశ్‌గౌడ్, గోపగాని శ్రీను, గునగంటి సంతోశ్‌గౌడ్, వంశీగౌడ్, నాగమల్లుయాదవ్, పులుసు వెంకటనారాయణగౌడ్, తునికి సాయిలుగౌడ్, తునికి లక్ష్మి పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కారు గుర్తుకు ఓటేయాలి..

నాగారం : బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు, నాగారం మండల యువజన నాయకుడు దేవరకొండ మురళి అన్నారు. నాగారం గ్రామంలో గడప గడపకూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేశారు. తుంగతుర్తి నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలస్వామి, పవన్, మహేశ్, కృష్ణ, ఉప్పలయ్య, శ్రీను పాల్గొన్నారు.

మోత్కూరులో ఇంటింటి ప్రచారం..

మోత్కూరు : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణంలోని 9వ వార్డులోని గడి బజార్ ప్రచారాల్లో రైతు బంధు జిల్లా సమితి సభ్యుడు జంగ శ్రీను, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, వార్డు కన్వీనర్ అవిశెట్టి స్వామి, బీఆర్ఎస్ కార్మిక విభాగం మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ సతీశ్, నాయకులు పురుగుల రమేశ్, జంగ నర్సయ్య, బాలయ్య, సైదులు, రామలింగయ్య పాల్గొన్నారు.

మామిండ్లమడవలో..

మద్దిరాల : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపును కాంక్షిస్తు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మామిండ్లమడవ గ్రామంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మల్లు కపోతంరెడ్డి ప్రచారం నిర్వహించి పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు కలింగారెడ్డి, కొంపెల్లి లింగమల్లు, మండల యువజన నాయకుడు మల్లు ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని గడప గడపకూ వివరించాలి..

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకూ వెళ్లి వివరించి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య శ్రేణులకు సూచించారు. మండలంలోని బక్కహేమ్లా తండా, సొమ్లాతండా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలలో జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూరెడ్డి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మట్టిపెల్లి గంగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీను, నాయకులు

మద్దిరాల : మామిండ్లమడవలో ఇంటింటి ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కపోతంరెడ్డి

నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య